




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
జనవరి 14, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఇరాన్‌లో అగ్నికాండ

**ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనల్లో 2,003కు చేరిన మృతుల సంఖ్య**

- వీధుల్లోకి వెల్లువెత్తిన ప్రజాగ్రహం, దగ్ధమైన బ్యాంకులు- దుకాణాలు
- ఇంటర్నెట్, మొబైల్ సేవలు నిలిపివేతతో జనజీవనం అస్తవ్యస్తం
- నిరసనకారులపై ఉక్కుపాదం, వేల మందిపై అరెస్టులు
- ట్రంప్ వ్యాఖ్యలతో అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తత



దుబాయ్/వాషింగ్టన్: ఇరాన్‌లో ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రభుత్వ అసమర్థ పాలనపై ప్రజల్లో పేరుకుపోయిన ఆగ్రహం అగ్నిపర్వతంలా పేలుతోంది. వేలాదిగా జనం వీధుల్లోకి వచ్చి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసనలు తెలుపుతున్నారు. ఆందోళనలు తీవ్రరూపం దాల్చడంతో వాణిజ్య సముదాయాలు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ వాహనాలు, ఏటీఎంలకు నిప్పంటిస్తున్నారు. పరిస్థితి చేయి దాటుతుందన్న భయంతో అయతొల్లా అలీ ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఇంటర్నెట్, ఆన్‌లైన్, మొబైల్ సేవలను నిలిపివేసింది. ఆన్‌లైన్ సదుపాయాలు లేకపోవడంతో బ్యాంకుల్లో నగదు లావాదేవీలు నిలిచిపోయి ప్రజలు కరెన్సీ కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు రోజుల తర్వాత కొందరికి మాత్రమే అంతర్జాతీయ ఫోన్‌కాల్

(మిగతా 2వ పేజీలో)



## వీధి కుక్కల బెడదపై
# సుప్రీం హెచ్చరిక

- కుక్క కాటుకు తప్పనిసరిగా పరిహారం చెల్లించాలన్న ధర్మాసనం
- నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రాలపై భారీ జరిమానాలు
- ప్రతి దాడి బాధితుడిపై జీవితాంత ప్రభావమని వ్యాఖ్య
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారిపైనా అసహనం











# సంక్రాంతి సందర్భంగా తాజ్ పూర్ గ్రామంలో తెలంగాణ సాంప్రదాయాల ప్రతిబింబంగా రంగవల్లుల ముగ్గుల పోటీలు

### గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించిన గ్రామ మహిళలు

### విజేతలకు బహుమతులను అందజేసిన సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి, భోగి, పండుగల పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల కు దీటుగా ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా వేసిన రంగవల్లులు ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ ముగ్గులను గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోషా- శ్రీనివాస్ పర్యవేక్షించారు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఎంపిక చేయనున్నట్లు, ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులను అందిస్తామని తెలిపారు తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్

# తెలంగాణలో 9 జిల్లాల్లో రైస్ మిల్లులపై దాడులు

### నిఘా ఆధారంగా దాడులు చేశామన్న విజిలెన్స్ డీజీ శిఖా గోయల్

హైదరాబాద్: తెలంగాణలో భారీ కుంభకోణం వెలుగుచూసింది. పేదలకు పంపిణీ చేయాల్సిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న రైస్ మిల్లులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (వీ&ఈ) అధికారులు కొరడా ఝుళిపించారు. 9 జిల్లాల్లోని 19 రైస్ మిల్లులపై ఏకకాలంలో జరిపిన ఆకస్మిక తనిఖీల్లో రూ.60 కోట్లకు పైగా విలువైన ధాన్యం దారి మళ్లినట్లు గుర్తించారు. ఈ అక్రమాలకు సంబంధించి 14 మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేయగా, ఒక మిల్లును మూసివేశారు. ప్రభుత్వం రైతుల నుంచి కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యంగా మార్చేందుకు (కస్టమ్ మిల్లింగ్ రైస్ – సీఎంఆర్) రైస్ మిల్లులకు కేటాయిస్తుంది. ఈ బియ్యాన్ని రేషన్ దుకాణాల ద్వారా పేదలకు అందిస్తుంది. అయితే, జనవరి 12న మహబూబాబాద్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట, సూర్యాపేట, నల్గొండ, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని మిల్లులపై దాడులు జరిగాయి. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు తేలింది. మొత్తం 1.90 లక్షల క్వింటాళ్ల ధాన్యం, 1.72 లక్షల బస్తాలు మాయమైనట్లు అధికారులు నిర్ధారించారు. ప్రధానంగా కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రూ.19.73 కోట్లు, సూర్యాపేటలో రూ.19.32 కోట్లు, నారాయణపేటలో రూ.15.91 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు తేలింది. అక్రమాలకు పాల్పడిన మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. నష్టాన్ని రాబట్టాలని, వారి లైసెన్సులను రద్దు చేసి, బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలని పౌరసరఫరాల శాఖకు సిఫార్సు చేశారు. తీవ్రమైన ఉల్లంఘనల కారణంగా పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మండలం, పూసాల గ్రామంలోని జానకీరామ ఇండస్ట్రీస్‌ను మూసివేశారు. ప్రభుత్వ నిధుల దుర్వినియోగాన్ని ఏమాత్రం సహించబోమని విజిలెన్స్ డీజీ శిఖా గోయల్ స్పష్టం చేశారు. "నిఘా వర్గాల సమాచారంతోనే ఈ దాడులు నిర్వహించి భారీ మోసాన్ని బయటపెట్టాం. మరో ఐదు మిల్లులకు రికార్డుల నిర్వహణలో లోపాలపై నోటీసులు జారీ చేశాం" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. 2025–26 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణ ప్రభుత్వం రికార్డు స్థాయిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించింది. అయితే, ఇలాంటి అక్రమాలు ప్రభుత్వ లక్ష్యాలకు గండికొడుతున్నాయి. భవిష్యత్తులోనూ తనిఖీలు కొనసాగుతాయని, ఎవరైనా అక్రమాలను గుర్తిస్తే టోల్ ఫ్రీ నంబర్ 14432కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.

### సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి, ఐఏఎస్ అధికారిణిని

# లక్ష్యంగా చేసుకున్న పోస్టులపై దర్యాప్తు

### అవమానకరమైన కంటెంట్‌పై నమోదైన 2 కేసుల విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందం

### హైదరాబాద్ సీపీ వి.సి. సజ్జనార్ నేతృత్వంలో 8 మంది సభ్యులతో సిట్ ఏర్పాటు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఓ మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిణిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో అవమానకరమైన, అసభ్యకరమైన కంటెంట్ పోస్ట్ చేసిన రెండు కేసుల దర్యాప్తును రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసుల లోతైన విచారణ కోసం డీజీపీ శివధర్ రెడ్డి 8 మంది సభ్యులతో కూడిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ ఈ సిట్‌కు నేతృత్వం వహించనున్నారు. వివరాల్లోకి వెళితే, సీఎం రేవంత్ రెడ్డి ఫొటోను మార్ఫింగ్ చేసి 'తెలంగాణ పబ్లిక్ టీవీ' అనే వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు కావలి వెంకటేశ్‌పై నారాయణపేట జిల్లాలో కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గుళ్ల నరసింహ ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ కేసు నమోదు చేశారు. మరోవైపు, ఓ మంత్రికి, మహిళా ఐఏఎస్ అధికారిణికి సంబంధించి తప్పుడు వార్తలు ప్రసారం చేశారంటూ ఎన్టీవీ, టీ న్యూస్ చానళ్లతో పాటు పలు యూట్యూబ్ చానెళ్లు, సోషల్ మీడియా హ్యాండిల్స్‌పై హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఐఏఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ ఈ ఫిర్యాదు చేశారు. ఓ మహిళా ఐఏఎస్ అధికారిణికి, రాజకీయ నేతకు సంబంధం అంటగడుతూ, ఆమెకు 'కంఫర్ట్ పోస్టింగ్‌లు' ఇచ్చారని నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సివిల్ సర్వీసెస్ ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నమని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వార్తలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కోల్పోయిన తర్వాత జీవితంపై ఆసక్తి లేదని, ఇలాంటి వ్యక్తిత్వ హననం చేయడం చాలా బాధాకరమని అన్నారు. ఈ రెండు కీలక కేసుల దర్యాప్తును సిట్ వేగవంతం చేయనుంది.

# ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ సరికొత్త చరిత్ర




### ఖరీఫ్‌లో 70.82 లక్షల టన్నుల కొనుగోళ్లు పూర్తి

### దేశంలో ఏ రాష్ట్రం సాధించని రికార్డు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్: సంక్రాంతి పండగ వేళ తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చారిత్రక మైలురాయిని దాటిందని పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ (2025–26)లో రాష్ట్రవ్యాప్తంగా 70.82 లక్షల టన్నుల వరి ధాన్యం కొనుగోళ్లు జరిగాయని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వెల్లడించారు. ఇంతకుముందు 2020–21లో నమోదైన 70.2 లక్షల టన్నుల రికార్డును అధిగమిస్తూ తెలంగాణ సరికొత్త రికార్డును సృష్టించిందని మంత్రి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేపట్టలేదని స్పష్టం చేశారు. ఈ కొనుగోళ్ల ద్వారా 13.97 లక్షల మంది రైతులు నేరుగా లబ్ధి పొందారని వివరించారు. రైతులకు కనీస మద్దతు ధర కింద మొత్తం రూ.16,606 కోట్లు చెల్లించామని, అదనంగా బోనస్ రూపంలో రూ.1,425 కోట్లు అందించామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నదానికి ఈ గణాంకాలే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖల మధ్య సమన్వయం, అలాగే రైతాంగం సంపూర్ణ సహకారం ఈ రికార్డు సాధనకు కీలకంగా నిలిచిందని మంత్రి తెలిపారు. వ్యవసాయ రంగం పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కల నాయకత్వంలో ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. రికార్డు స్థాయిలో దిగుబడులు వచ్చిన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం ఒక సవాల్‌గా స్వీకరించిందని ఉత్తమ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 8,448 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, వేగవంతంగా కొనుగోళ్లు పూర్తి చేయడం ద్వారా తెలంగాణ మరోసారి దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో నంబర్‌వన్‌గా నిలుస్తాం



ఆరోపించారు. రాజకీయ పార్టీ అయిన జనసేన రాష్ట్రంలో పోటీ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును గతంలో కేసీఆర్, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ సెంటిమెంట్‌కు వాడుకుంటున్నాయని విమర్శించారు. జిల్లాల పునర్విభజన అంశంపై అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తీసుకోవాలని సూచించారు. 'సంచార్ సాథీ' యాప్‌ను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని గుర్తుచేశారు. అదే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి బ్యాంకు ఖాతాల నుంచి నేరుగా డబ్బులు డెబిట్ చేయాలంటూ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేయడం తప్పేనని, అయితే ఆ వీడియోలను బహిర్గతం చేయడం సరికాదని రామచందర్‌రావు అభిప్రాయపడ్డారు. అలాంటి చర్యల వల్ల కొందరు అవమానానికి గురై తీవ్ర మనస్తాపానికి లోనవుతున్నారని, ఇలాంటి ఘటనలు ఆత్మహత్యలకు కూడా దారితీస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలు, వ్యక్తిగత గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.

# పాలన వైఫల్యాల్ని కప్పిపుచ్చేందుకే సిట్‌లు: కేటీఆర్

అంతర్గత కుమ్ములాటలు, అవినీతి ఆరోపణలు ప్రజల ముందుకు రాకుండా అడ్డుకునేందుకే ఇలాంటి గారడీలు చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మీడియాను భయపెట్టడం, ప్రశ్నించే గొంతులను అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోందని అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక దారుణ ఘటనలు జరుగుతున్నాయి. ఓ పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లను డిమాండ్ చేసిన ఘటనపై ఎందుకు సిట్ లేదు? ఇసుక దందాల పేరుతో కోట్ల రూపాయలు దండుకుంటుంటే, హైదరాబాద్ శివార్లలో వందల కోట్ల భూకబ్జాలు జరుగుతుంటే దర్యాప్తు ఎందుకు జరగడం లేదు? జాతీయ రహదారి గుత్తేదారును మారణాయుధాలతో బెదిరించిన ఘటనపై విచారణ ఎందుకు చేపట్టడం లేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. అలాగే కస్తూర్బా పాఠశాలల్లో బంకర్ బెడ్ల కొనుగోలులో జరిగిన అక్రమాలు, వందల కోట్ల లిక్కర్ కుంభకోణం వంటి అంశాలపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోందని నిలదీశారు. ఈ అన్ని అంశాలపై చర్యలు తీసుకోకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం సిట్‌లను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి హానికరమని అన్నారు. మీడియా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి ప్రాణమని, దానిపై దాడులు చేయడం ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని కేటీఆర్ హెచ్చరించారు. పాలనలోని వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు విచారణ సంస్థలను వాడుకుంటే ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పూర్తిగా కోల్పోతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చర్యలపై ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# సాహిత్య లోకానికి తీరని లోటు

### ప్రముఖ కవయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ కన్నుమూత

నారాయణగూడ : ప్రముఖ కవయిత్రి, చిత్రకారిణి, రచయిత్రి రాజకుమారి ఇందిరాదేవి ధన్‌రాజ్‌గిర్ (96) మంగళవారం హైదరాబాద్‌లోని గోషామహల్ ప్రాంతం జ్ఞాన్‌బాగ్ ప్యాలెస్‌లో తుదిశ్వాస విడిచారు. ఆమె దివంగత మహాకవి గుంటూరు శేషేంద్రశర్మ భార్యగా సాహిత్య వర్గాల్లో విశేష గుర్తింపు పొందారు. ఇందిరాదేవి కవిత్వం, చిత్రకళ, రచనలతో బహుముఖ ప్రతిభను చాటుకున్నారు. అల్లా ఇక్బాల్, గాలిబ్, అరబిందో వంటి మహానుభావుల రచనల నుంచి ప్రేరణ పొంది సాహిత్య రంగంలోకి అడుగుపెట్టారు. యుక్తవయసు నుంచే ఫొటోగ్రఫీపై ప్రత్యేక ఆసక్తి చూపుతూ అరుదైన ఫొటోల సేకరణను ప్రారంభించారు. 1964లో ఆమె తొలి కవితా సంపుటి 'ది అపోసల్' ప్రచురితమై సాహిత్య వర్గాల్లో విశేష ఆదరణ పొందింది. ఆ తర్వాత 1965, 1966 సంవత్సరాల్లో ఆమె రచనలు పుస్తక రూపంలో వెలువడ్డాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీకి తొలి అధ్యక్షురాలిగా, ఉర్దూ అకాడమీ ఛైర్‌పర్సన్‌గా ఆమె సేవలందించారు. 1973లో వరల్డ్ పోయెట్రీ సొసైటీ ఇంటర్‌కాంటినెంటల్ అధ్యక్షుడు కృష్ణ శ్రీనివాస్ ఆమెను సాహిత్య రంగంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయడం విశేషం. ఈ గౌరవం అందుకున్న తొలి భారతీయ మహిళగా ఇందిరాదేవి చరిత్రలో నిలిచారు. ఆమె మరణంతో తెలుగు సహా భారతీయ సాహిత్య ప్రపంచం ఓ గొప్ప కవయిత్రిని కోల్పోయిందని సాహిత్యవేత్తలు నివాళులర్పిస్తున్నారు.

# తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు.. తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈసీ

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్‌లలో మొత్తం 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు, 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా, కొత్తగూడెంలో అత్యల్పంగా 1,34,774 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా, అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. ఇదిలా ఉండగా రిజర్వేషన్లు ఖరారైన తర్వాత పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలక శాఖ నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

# ప్రాజెక్టుల భూసేకరణకు వేగం పెంచాలి

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరావాస డిజైన్లను త్వరితగతిన పూర్తి చేసి కేంద్ర జల సంఘానికి పంపించి ఆమోదం పొందాలని సీఎం ఆదేశించారు. ఈ అంశంలో ఎలాంటి నిర్లక్ష్యం తట్టుకోబోమని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద భూసేకరణ ప్రక్రియ ఏ స్థాయిలో ఉందో సమగ్రంగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు ఎంత భూమి అవసరం, ఎంత మేరకు సేకరణ పూర్తయ్యింది, ఎక్కడ సమస్యలు ఉన్నాయో స్పష్టమైన వివరాలతో నివేదిక ఇవ్వాలని తెలిపారు. ప్రాజెక్టుల పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నా భూసేకరణ ఆలస్యం వల్ల నీరు అందించలేని పరిస్థితి రాకూడదని సీఎం హెచ్చరించారు. రైతులకు నీరు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# సంక్రాంతి ( భోగి ) సందర్భంగా ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు

**బహుమతులను అందించిన తుక్కాపురం సర్పంచ్ జనగాం పాండు**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మహిళలు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలో ఉత్సాహంగా పాల్గొనరు మొదటి బహుమతి పాశం రోజా, రెండో బహుమతి దోమ్మటి భాగ్యలక్ష్మి, మూడో బహుమతి ఎల్లంకొండ అలివేల, నాలుగో బహుమతి జనగాం అనూష ఐదవ బహుమతి పుట్ట సుచిత్ర గార్లకు మరియు ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి షీల్డ్ బహుమతి అందజేశారు తొక్కపురం సర్పంచ్ జనగాం పాండు గారు బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ రాసాల మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ నోముల పద్మ మహేందర్ రెడ్డి



ఉపసర్పంచ్ రాసాల లింగస్వామి యాదవ్ వార్డు మెంబర్లు జనగాం ఇందిరమ్మ యాదయ్య రత్నపురం శ్రీకాంత్ జనగాం మహేష్ రాసాల శరత్ యాదవ్ వల్లపు సతీష్ యాదవ్ ముంత కృష్ణవేణి రమేష్ యాదవ్ దొమ్మాటి భాగ్యలక్ష్మి దేవేందర్ ఎల్లకొండ అలివేలు రాజశేఖర్ రెడ్డి గ్రామ పంచాయతీ కార్యదర్శి లోకేష్ మాజీ ఉపసర్పంచ్ పడమటి జైపాల్ రెడ్డి కొల్లోజు వెంకట్ చారి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల శేఖర్ యాదవ్ ఎల్లకొండ సుధాకర్ రెడ్డి లింగారెడ్డి రాసాల రాజు యాదవ్ జనగాం మహేష్ రత్నపురం వెంకటేష్ జక్కిడి శేఖర్ రెడ్డి మర్రి నరేందర్ రెడ్డి రాసాల సందీప్ యాదవ్ గడగొట్ల రమేష్ గజ్జి వంశీ యాదవ్ పాశం ప్రసాద్ సంపంగి అర్జున్ కళ్లెం వెంకటేష్ గ్రామ మహిళలు గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సౌదీ అరేబియా సాట ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13

సౌదీ అరేబియాలో సాట ప్రెసిడెంట్ తేజ పళ్లెం, కోఆర్డినేట్ సభ్యుల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మ్యూజిక్ డైరెక్టర్ ఆర్ పి పట్నాయక్ హాజరయ్యారు. కార్యక్రమం లో భాగంగా ముగ్గుల పోటీలు, సహపంక్తి భోజనాలు, ఆటలు, పాటలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు ప్రవాసీలు భారీ సంఖ్యలో అనగా సుమారు 1700 వరకు హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు ప్రవాసీలు మాట్లాడుతూ అరబ్ దేశం లో సంక్రాతి సంబరాలు ఇంత పెద్ద ఎత్తున చేపట్టడం ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరు మళ్ళీ సంక్రాంతి పండుగ ఎప్పుడు వస్తదని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నాం అని, ఆట పాటలతో మా అందరినీ ఆనందపరిచినందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. సాటవారి అందరికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం ఆర్పి పట్నాయక్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరపడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రావణ్, మోహన్, మల్లేశం, రాజేష్, కచ్చ కాయల మోహన్, లక్ష్మీనారాయణ, రాజు, చారి, శివ, స్వామి, సంద, శ్రీనివాస్,



చిన్నంశెట్టి లింగం, ప్రవీణ్ రెడ్డి, ఆకుల ఆది రెడ్డి, దేవదాస్, రాజిరెడ్డి, బాలరాజు, శ్రీనివాస్, ముదిరాజ్, నితిన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు--ప్రభుత్వానికి వారధిగా నేటివార్త పత్రిక

**ఎమ్మెల్యే డా. మాకునూరి సంజయ్ కుమార్**

**ప్రముఖుల చేతులమీదుగా నేటివార్త క్యాలెండర్ ఘన ఆవిష్కరణ**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13:

ప్రజలకు,ప్రభుత్వానికి మధ్య వారధిగా పత్రికలు పనిచేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ అన్నారు. నేటివార్త దినపత్రిక 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాసమస్యలను నిస్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువస్తూ, ప్రభుత్వ విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడంలో మీడియా పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా నేటివార్త పత్రిక ప్రజల గుండె చప్పుడు ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా మీడియా వ్యవస్థ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. సమాజ హితమే ధ్యేయంగా, సత్యాన్వేషణతో వార్తలను ప్రజల ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నేటివార్త పత్రిక అదే మార్గంలో ముందుకు సాగుతుండటం అభినందనీయమన్నారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూౌ చట్టపరమైన అంశాలు, ప్రజా భద్రతకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. బాధ్యతాయుతమైన జర్నలిజం సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య, జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి పాల్గొని నేటివార్త పత్రిక నిర్వాహకులను అభినందించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నేటివార్త బృందం మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే నాయకులు గిరి నాగభూషణం, నేటివార్త జగిత్యాల బ్యూరో రాజ్ కుమార్, జగిత్యాల నియోజకవర్గం ప్రతినిధి తీగుళ్ల గోపాల్ రెడ్డి, టౌన్ ప్రతినిధి గోగికార్ అజయ్, జగిత్యాల రూరల్ ప్రతినిధి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కటిక రెడ్డి కృష్ణారెడ్డి చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బి ఏన్ రెడ్డి నగర్ లో ఘనంగా సంక్రాంతి మెగా ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు అందజేసిన దేవి రెడ్డి కమల సుధీర్ రెడ్డి, కటిక రెడ్డి అరవింద్ రెడ్డి**

ఎల్బీనగర్, 13 జనవరిసంక్రాంతి సంబరాలలో భాగంగా కటికరెడ్డి కృష్ణా రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్ర ప్రథమంగా కనివీని ఎరుగని రీతిలో నిర్వహించిన మెగా ముగ్గుల పోటీ కార్యక్రమం బి ఏన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కృష్ణ దేవరాయ నగర్ కాలనీ శ్రీ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ ఆర్చ్ దగ్గర ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి, జయచంద్రా రెడ్డి ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి దేవిరెడ్డి కమలా సుధీర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఎంతో ఉత్సాహంతో రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి పండుగ వైభవాన్ని మరింత పెంచారు. దాదాపు 300 మంది పాల్గొన్న ఈ మెగా ముగ్గుల పోటీలలో ఆకర్షణీయంగా ముగ్గులు వేసిన మొదటి విజేతకు 10,000, రెండొవ విజేతకు 5,000, మూడవ విజేతకు 3,000 మరియు మరో 25 మందికి 1000 చొప్పున నగదు పురస్కారం మా ట్రస్ట్ తరపున అందజేసినట్లు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు, ట్రస్టు చైర్మన్ కటిక రెడ్డి అరవింద రెడ్డి చెప్పారు. పోటీలో పాల్గొన్న ప్రతీ మహిళకు కన్సలేషన్ బహుమతులు ఇచ్చామని తెలిపారు.సాంప్రదాయాలు ఉట్టి పడేలా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన డివిజన్ పరిధిలోని ప్రతీ మహిళకు హృదయ పూర్వక కృతజ్ఞతలు



తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఎల్ బి నగర్ మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి, సీనియర్ నాయకురాలు విజయలక్ష్మి, పద్మ, వర్ధని, నాగమణి రెడ్డి, వరలక్ష్మి, శ్వేతారెడ్డి, మేరీ, వాణి, సక్కుబాయి, రూబీక బీఆర్ఎస్ పార్టి యువజన విభాగం అధ్యక్షులు మునగాల రాఘవేందర్ రావు, నాయకులు కొంగర నరేష్, శ్రీకృష్ణ దేవరాయ గౌరవ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటరమణ, బి ఏన్ రెడ్డి నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు గుర్రం రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ మరియు కాలనీ వాసులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## కిష్టంపేట లో బీజేపీ వార్డ్ మెంబర్ కు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలో అధిక మెజారిటీతో గెలుపొందిన గ్రామ బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ మ్యాకల రాజు ను బీజేపీ గ్రామశాఖ తరపున స్థానిక శివాలయం లో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆడెపు సురేష్, సీనియర్ నాయకులు నల్లాల మహేష్, చల్ల నగేష్ గౌడ్, పోతు మురళి, సామంతుల రాజారెడ్డి, ఆడెపు నరేందర్, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఉద్యానవన అధికారిని

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు లో జగిత్యాల ఉద్యానవన శాఖ అధికారిని స్వాతి గ్రామంలోని వ్యవసాయ క్షేత్రాలను సోమవారం రోజున సందర్శించారు. ఇందులో ఆయిల్ ఆయిల్, కూరగాయలు, పుచ్చకాయ పంటలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో రైతులు మెక్కొండ రాంరెడ్డి, నల్లాల తిరుపతి, ఎలిపెద్ది రాజు పాల్గొన్నారు.



# క్షేమంగా మీ గమ్యస్థానానికి చేరండి....

**యువత క్రీడాల పట్ల ఆసక్తి పెంచుకోవాలి**

**రోడ్డు భద్రతలపై యువతకు అవగాహన**

**ఎస్సై సుధీర్ రావు**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13ప్రజలు ప్రయాణాల సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి క్షేమంగా మీరు గమ్యస్థానానికి చేరాలని ఎస్సై సుధీర్ రావు అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో యువత, క్రీడాకారులు, ప్రజాప్రతినిధులకు అరైవ్ ఎ లైమ రోడ్డు ప్రయాణ భద్రతపై అవగాహన కల్పించారు. రాయికల్ పట్టణంలో నిర్వహిస్తున్న రాయికల్ లోకల్ క్రికెట్ టీం క్రీడాకారులకు క్యాప్ లను అందించి క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వాహనాల చోదకులకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు వినియో గించాలని సూచించారు. పరిమితికి మించి ఓవర్ లోడు ప్రయాణం చేయకూడదని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాల దీనస్థితిని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ,ఎస్సై దేవేందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, నాయకులు కొయ్యేడి మహిపాల్, కోల శ్రీనివాస్, తురగ శ్రీధర్ రెడ్డి, రాకేష్, ప్రసాద్, క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 13( వార్త మిర్రర్)

చౌటుప్పల్ మండలం కేంద్రంలో లింగవారిగూడెం శుభం గార్డెన్ లో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ మేన మామ కుమారుడు భువనగిరి ఫేరోజ్ భాయ్ వివాహ (వలీమా) వేడుకలో నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్,జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు,చౌటుప్పల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటే బాబా,ఉమ్మడి నల్లగొండ జిల్లా సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్,గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం యాదగిరి,సిపిఐ జిల్లా నాయకులు బైకానీ శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ నాయకులు శనిగల సైదులు,మంచాల దశరథ,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుర్వి సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలు

ప్రత్యేక ప్రతినిధి( వార్త మిర్రర్) జనవరి 13:మణికంఠ కార్ బజార్ అధినేత, భారతీయ జనతా పార్టీ నాయకులు సుర్వి సురేష్ గౌడ్ జన్మదిన వేడుకలు బంధుమిత్రులు ,శ్రేయోభిలాషులు మరియు కస్టమర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వేడుకలలో అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్, బిజెపి నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు సుర్వి సౌజన్య రాజుగౌడ్ ఉప సర్పంచ్ ముక్కెర్ల కవిత స్వామి యాదవ్,నకిరేకల్ ప్రముఖ వ్యాపారవేత్త చెనగాని కృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పబ్బు బాలకృష్ణ గౌడ్ జువగాని శ్రీకాంత్ గౌడ్,జువగాని రజనీకాంత్ గౌడ్,వంటల లింగస్వామి యాదవ్,సుర్వి నరేష్ గౌడ్,గుండు లింగస్వామి గౌడ్, సుర్వి శేఖర్ గౌడ్,అంతటి నాగరాజుగౌడ్,గుండు నవీన్ గౌడ్, చిలువేరు గణేష్ మణికంఠ కార్ మెకానిక్,పొట్ట నరేష్ మరియు మిత్రులు శ్రేయోభిలాషుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు



## సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం సర్పంచుల ఫోరం కార్యవర్గం మంగళవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులు గా బెజ్జంకి మోహన్, ప్రధాన కార్యదర్శిగా నిరటి శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు వాకిటి గంగారెడ్డి, భారతపు రాజేష్, తాళ్ళపెల్లి రాధిక, గుగ్లావత్ తిరుపతి, కోశాధికారి గా బోదాసు చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి గా నాగుల మానస, సాయిరాజ్ గౌడ్, సహాయ కార్యదర్శి గా దేవుని రవి, ప్రచార కార్యదర్శిగా సంగెం కీర్తన రమేష్, గౌరవ అద్యక్షురాలు గా పడాల పూర్ణిమ తిరుపతి, గౌరవ సలహాదారుగా మీనుగు రాజగంగు అంజయ్య, కారవర్గ సభ్యులు గా ఆకుల మల్లేశం, మాలవత్ తిరుపతి, కోటి రాజేందర్, ఆకుల అంజగౌడ్, కుర్ర మల్లవ్వ సుధాకర్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు మోకాళ్ల పై నిరసన తెలిపిన జేఏసీ నాయకులు

కల్వకుర్తి, జనవరి 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలని, అలాగే కల్వకుర్తి తాలూకాను నూతన జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. మంగళవారం జేఏసీ నాయకులు మోకాళ్లపై కూర్చొని నిరసన దీక్ష చేపట్టారు.అసెంబ్లీ సమావేశాల్లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల్లో మండల ప్రజలంతా పాల్గొని ఉద్యమాన్ని బలోపేతం చేయాలని జేఏసీ పిలుపునిచ్చింది.వాగుల్ దాస్ నిరంజన్ గౌడ్ జిల్లా ఓబీసీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో సాగుతున్న ఈ రిలే దీక్షల నాలుగో రోజున జేఏసీ నాయకులు, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఊర్కొండ మండలం తప్పనిసరిగా కల్వకుర్తి రెవెన్యూ డివిజన్‌లోనే ఉండాలని, కల్వకుర్తి తాలూకాను జిల్లాగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ అంశంపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తాలూకా జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు, తాడెం చిన్న, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు బోలె జగన్, బొల్గాం నరేందర్ గౌడ్, బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠ, తెలంగాణ ఉద్యమకారుడు బొజ్జయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాధాకృష్ణ,



ఆలకుంట వెంకటేష్, పరశురాములు, దుబ్బ రాములు మాదిగ, బచ్చలకూర మల్లేష్, బుడుమ జంగయ్య, పయ్యావుల జంగయ్య, పత్రికా విలేకరులు బండారి శివుడు, డాన్ శివ, కటికం ఆనంద్ గౌడ్, రాజునారంరెడ్డి, కటికం చిన్నబాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యంగా నడపడం వల్లే జరుగుతుంటాయని మాదాపూర్ ఏసిపి చంద్రశేఖర్రెడ్డి అన్నారు. మాదాపూర్ లోని చందానాయక్ తండాలో మాదాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆరైవ్ అలైవ్ అనే థీమ్ రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిర్లక్ష్యంగా నడపడంతోనే రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. వాహనాలను నిర్లక్ష్యంగా, వేగంగా నడపరాదని చెప్పారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. తప్పుడు దారిలో వాహనాలను నడపరాదని, డ్రైవింగ్ చేస్తు మొబైల్ ఫోన్లో వాహనం నడపుతు అనేక మంది ప్రమాదాల భారీన పడుతున్నట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నియమాలను పాటించాలని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం అలవాటు చేసుకోవాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు వేగ పరిమితులను పాటించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడమనేది కేవలం చట్టం కొరకు మాత్రమే కాదని, మన ప్రాణాల రక్షణ కొరకు అని అన్నారు. సురక్షితంగా ఇంటికి చేరితేనే కుటుంబ సభ్యులు సంతోషంగా ఉంటారన్నారు. మనం చేసే నిర్లక్ష్యంతో కుటుంబ సభ్యులు




రోడ్డున పడే అవకాశం ఉంటుందన్నారు. జీవితంలో పిల్లలకు బంగారు భవిష్యత్తును ఇచ్చే క్రమంలో మన కండ్ల ముందు ఎన్నో లక్ష్యాలు ఉంటాయని, ఆ లక్ష్యాలను చేరుకోవాలంటే మనం ఇంటికి సురక్షితంగా చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎస్సై ఎన్ వి రమణ, ట్రాఫిక్ ఎస్సైలు టివి రావు, రాములు, చందానాయక్ తండా నాయకుడు విజయ్ రామ్ నాయక్ తదితరులు ఉన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను వెలికి తీసేందుకు సీఎం కప్

### ఎస్సై సుధీర్ రావు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ గల క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం కప్ క్రీడాపోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎస్సై సుధీర్ తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాపోటీల టార్చ్ ర్యాలీ ని రాయికల్ ఎస్సై సుధీర్రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ జిల్లాలోని అన్ని మండల కేంద్రాలను చుడుతూ వారం రోజులపాటు కొనసాగుతుందన్నారు.యువత తమ క్రీడా ప్రతిభను కనబరచడానికి సీఎం కప్ పోటీలు సువర్ణ అవకాశమని ఈ పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని గ్రామీణ స్థాయి యువత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. క్రీడా పోటీలకు సంబంధించిన అవగాహన కల్పించడానికి అన్ని మండల కేంద్రాలలో టార్చ్ ర్యాలీ కొనసాగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ నాగార్జున, మండల పంచాయతీ అధికారి సుష్మ, జగిత్యాల జిల్లా డి వై ఎస్ ఓ రవికుమార్, పేట అధ్యక్షులు విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు పురె రమేశ్, పారిపెల్లి గంగాధర్, బందెల శ్రీనివాస్,రాజేష్,బత్తిని భూమయ్య, కాంగ్రెస్, బిజెపి, బి



ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, కుర్మ మల్లారెడ్డి, ఎలిగేటి అనిల్,ఆమెత్యు కబడ్డీ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నం రమేష్, గాజంగి రాజేశం, రాపర్తి నరసయ్య,కుంబాల శ్రీనివాస్, నాయకులు మహిపాల్, దివాకర్, భూమా గౌడ్, మున్ను,రవి కాంత్, శ్రీధర్,భూమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాటేదాన్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు..

**---ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో ఎంతో విశిష్టత.. ....పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 13 : రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిమైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మైలార్దేవపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. ముగ్గుల పోటీలు సందర్భంగా మన సంప్రదాయాలను గౌరవిస్తూ, మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి.. ముగ్గల పోటీలో పాల్గొన్న అందరికి కార్తీక్ రెడ్డి బహుమతులు అందిచడం జరిగింది..అత్యుత్తమ ముగ్గులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరిజిల్లాలని ఆ దేవుని కటాక్షం ప్రజలపై ఉండాలని,ఆనందంగా పండగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధముగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల వెంకటేష్ ను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు,.. మరియు మహిళా సోదరీమణులను ఘనంగా



సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి డి. రమేష్ ముదిరాజ్ నోముల రాము యాదవ్ అక్కేమ్ రఘు యాదవ్ బండ రాజేష్ యాదవ్ కే. లక్ష్మీ సరిత భూదేవి రెడ్డి సుగుణమ్మ లక్ష్మి ప్రసన్న పుష్ప గారు, లలిత మైసిరెడ్డి గంజి రాజు సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఎర్లపల్లి ప్రవీణ్ మహేందర్ ముదిరాజ్ కొంపల్లి జగదీష్ నరేష్ యాదవ్ అశోక్ నానీ మధు చారి కృష్ణ ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు నిర్వాహకులు పాల్గొన్నారు.

# సూర్య ధన్వాంతరీ ఆలయాన్ని సందర్శించిన హోమియో వైద్య విద్యార్థులు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 13

జగిత్యాల లోని శ్రీ ధనలక్ష్మి సమేత సూర్య ధన్వాంతరీ దేవాలయానికి హైదరాబాద్ లోని హోమియో, మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్, డాక్టర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. శ్రీ కత్తి శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ ప్రాచీన వైద్యుల బొమ్మలను చూపిస్తూ వారి గురించి వివరించారు. ప్రకృతిలో లభించే ప్రతి ఆకు, బెరడు, వేరు, పువ్వు, కాయ, పండు ప్రతి ఒక్కటి వైద్యానికి పనికివస్తాయని చెప్పారు. దీర్ఘ వ్యాధులను సైతం నయం చేసేదే హోమియో మందులని చెప్పారు. సీజనల్ వ్యాధుల నివారణకు హోమియో మందులు అత్యంత అవసరమని చెప్పారు. అనంతరం మన జగిత్యాల పట్టణానికి చెందిన హోమియోపతి వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులకు చిరు సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఫౌండర్ డా.వడ్లగట్ట రాజన్న, అధ్యక్షులు ముత్యాల రామలింగారెడ్డి, ట్రస్టీ గట్టు రాజేందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వోడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహ కార్యదర్శి భారతాల రాజసాగర్, కోశాధికారి వడ్లగట్ట స్వాతి, సహ కోశాధికారి వడ్లగట్ట గోపి, ఆర్ఎంపి డా.నాగరాజు, వెంకట్రాజం, విద్యార్థులు పడాల



రిషిత, అనగళ్ల ప్రగ్యశ్రీ, గుగులోతు హారిక, అడ్ల సాయిశ్రీ, తమ్మల పల్లవి, సన్నేళ్ల ఐశ్వర్య, ఆఫ్జల్, చైతన్య, సుకేష్. అనే వైద్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సంబరాలు: ర్యాల అడవయ్య యాదవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 13:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాయల అడవయ్య యాదవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెట్టుగూడ డివిజన్‌లో పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధి, అడవయ్య కుమారుడు రాజేందర్ యాదవ్ సికింద్రాబాద్ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగను ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. మాజీ కార్పొరేటర్ దివంగత రాయల అడవయ్యను ఈ సందర్భంగా స్మరించుకున్న రాజేందర్ యాదవ్, ప్రజల కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. రాయల అడవయ్య నిజమైన ప్రజానాయకుడని, ఆయన చూపిన సేవా మార్గంలోనే కొనసాగుతూ ప్రజాసేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని సంక్రాంతి



సంబరాల్లో భాగస్వాములయ్యారు.





# డీజీపీ శివధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన గాంధీ ఆసుపత్రి వైద్యులు

కల్వకుర్తి జనవరి 13 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ రాష్ట్ర పోలీసు డీజీపీ శివధర్ రెడ్డిని మంగళవారం గాంధీ ఆసుపత్రి ఫోరెన్సిక్ విభాగం వైద్యులు ఫోరెన్సిక్ విభాగం అధిపతి డాక్టర్ కృపాల్ సింగ్, ప్రొఫెసర్ డాక్టర్ లావణ్య, మరియు అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సందీప్, డాక్టర్ దివ్య, డాక్టర్ నరేంద్ర, డాక్టర్ అశోక్ లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరెన్సిక్ విభాగం పై చర్చించారు. ప్రత్యేకంగా కేసుల సత్వర పరిష్కారానికి ఏ విధంగా సహకారం అందించగలమో అనే అంశాలను వైద్యులు డీజీపీతో పంచుకున్నారు. అంతేకాక, డీజీపీ శివధర్ రెడ్డి మరియు వైద్యులు నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంపన్నులుగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.




# అల్లిపూర్ లో సి.ఎం. టార్చ్ ర్యాలీ


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 13

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ లో సీఎం కప్ సందర్భంగా టార్చ్ ర్యాలీ విద్యార్థులు, యువకులు, పాల్గొని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ స్థాయిలో నుండి క్రీడల్లో పాల్గొని ఒలింపిక్ వరకు ఎదగాలని అన్నారు. అనంతరం క్రీడల జిల్లా అధికారి రవికుమార్ మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర మాస్టే వరకు సీఎం కప్ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగారెడ్డి, వార్డు మెంబర్లు, జిల్లా పేట అధ్యక్షుడు విశ్వ ప్రసాద్, గ్రామ పెద్దలు వెంకట రెడ్డి, స్థానిక పీడీ కృష్ణ ప్రసాద్, పీడీ లు అజయ్, సాగర్, వేణు, వెంకటేశం, కోటేశ్వర రావు, అరుణ్, గ్రామ కార్యదర్శి శేఖర్, గ్రామ పెద్దలు, క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# మిర్యాలగూడ మున్సిపాలిటీలో 144 కేంద్రాలు.. ముసాయిదా జాబితా కమీషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ, జనవరి 13:-( వార్త మిర్రర్) : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మిర్యాలగూడ మున్సిపాలిటీలో పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రచురించబడిందని మునిసిపల్ కమీషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మునిసిపల్ కార్యాలయంలో ప్రజల కోసం నోటిస్ బోర్డులో పెట్టారు. మున్సిపాలిటీ లోని 48 వార్డులకుమొత్తం 144 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్టు కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. తుది పోలింగ్ కేంద్రాల జాబితా ఈ నెల 16న సబ్ కలెక్టర్, మునిసిపల్, తహసీల్దార్ కార్యాలయాల్లో నోటీస్ బోర్డుపై పెడ్తామని ఆయన తెలిపారుకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, టీపీఓ కె.అంజయ్య, టీపీబీఓ చరణ్, సాంబయ్య, మనోజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పించిన స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 13 ..స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను తండ్రి బి. శ్రీనివాస్ సంస్మరణ కార్యక్రమం మంగళవారం సికింద్రాబాద్ ఆర్యనగర్ లోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, స్వేరోస్ ఇంటర్నేషనల్ ఫౌండర్ చైర్మన్ రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఆర్. పి. ఐ. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్చార్జి మేజర్ చంద్రకాంత్ తదితరులు హాజరై శ్రీనివాస్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కుమార్ షాను కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి తెలియజేస్తూ, పరామర్శించారు. శ్రీనివాస్ మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ పరిస్థితులపై ఆరా తీశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, ఆనంద్, నర్సింగ్ రావు, వంశీ, వివిధ పార్టీల నాయకులు, ఆర్య నగర్ వాసులు పాల్గొన్నారు.

# రూ. 6 కోట్లు 600 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి





మిర్యాలగూడ, జనవరి 13 :-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజా సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం మిర్యాలగూడలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 600 మంది లబ్ధిదారులకు ఆరు కోట్ల విలువగల చెక్కులను అందించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నడం ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నారన్నా రు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అందిస్తానన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్లు శ్రీనివాస్ శర్మ, జవహర్లాల్, హేమలత, కాంగ్రెస్ నాయకులు నూక వేణుగోపాల్ రెడ్డి, పొదిలి శీను, ధీరావత్ రవితేజ, గాలం వెంకన్న, రవీందర్ తదితరులు ఉన్నారు.

# స్వామి వివేకానంద 25వ సిల్వర్ జూబ్లీ కబడ్డీ పోటీలు ప్రారంభం

**- యువశక్తి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుంది**

**- కిషన్ రెడ్డి**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 13 : రంగారెడ్డి జిల్లా లో స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం, మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో నిర్వహించిన 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకానంద కబడ్డీ చాలెంజ్ టోర్నమెంట్ కు ముఖ్య అతిధులుగా కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశానికి అపారమైన యువశక్తి ఉందని, ఆ యువశక్తే 'వికసిత్ భారత్ణ లక్ష్యాన్ని సాధించే ప్రధాన శక్తిగా మారనుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని, స్వామి వివేకానంద బోధనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన అన్నారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తోంది అని అన్నారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడం...పోటీల నిర్వహణకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం



నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీపీ కుండె వెంకటేష్, గ్రామ సర్పంచ్ జగ్గిరెడ్డి, టోర్నమెంట్ ఫౌండర్ విష్ణువర్ధన్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి, గిరిజన మోర్చా నాయకులు దేశ్యా నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వనంపల్లి శ్రవణ్, ఉపేందర్, మండల ప్రజా ప్రతినిధులు మరియు వివిధ గ్రామస్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# మైనంపల్లి గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





దేవరకొండ జనవరి 13 వార్త మిర్రర్ ::దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీలలో గ్రామంలోనీ మహిళలు చురుగ్గా పాల్గొని విభిన్న రకాల ముగ్గులతో రంగవల్లులు వేశారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడానికి దేవరకొండ ఎంపీడీవో పార్వతి ఎంపిఓ సాగర్ నాయక్ లు హాజరయ్యారు. ఈ ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ఎంపీడీవో పార్వతి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తరచూ ముగ్గులు వేసే మహిళలలో సృజనాత్మక శక్తి పెరుగుతుందన్నారు.మహిళల్లో చైతన్యాన్ని వెలికితీని పోటీ తత్వాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమాలుగా ముగ్గుల పోటీలు నిలుస్తాయని ముగ్గుల పోటీల్లో గ్రామీణ మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమి ఉపసర్పంచ్ లాలూ నాయక్ వార్డు సభ్యులు సంతోష వెంకట్ యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర శ్రీకాంత్ నాయక్ గణేష్ నవీన్ మల్లేష్ కిరణ్ శ్రీను భాస్కర్ రామయ్య గ్రామ మహిళలు పార్వతమ్మ వెంకటమ్మ ధనమ్మ కళమ్మ జ్యోతి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మాణిక్యేశ్వరీ నగర్‌లో 'అరైవ్ అలైవ్ణ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ -- యువతకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 13. :

టైగర్ ఆఫీసర్.. ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్ ఆదేశాల మేరకు 'అరైవ్ అలైవ్ణ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్‌లో భాగంగా మంగళవారం మాణిక్యేశ్వరీ నగర్ కమాన్ సమీపంలోని గణేష్ టెంపుల్ వద్ద, ట్రాఫిక్ ఓయూ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఏసీపీ ఏ. శ్రీనివాస్, ఓయూ సిటీ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ, ఎస్ఐ శరత్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్తీకి చెందిన సుమారు 100 మంది యువకులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు 'అరైవ్ అలైవ్ణ టేబుల్ క్యాలెండర్లను కాలనీ సభ్యులకు పంపిణీ చేశారు.కార్యక్రమంలో అధికారులు ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్ల కలిగే ప్రమాదాలు, వాటి దుష్పరిణామాలపై ప్రజలకు వివరించారు. ముఖ్యంగా ముందు, వెనుక సీట్లలో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాల్సిన అవసరం, వాహనం నడుపుతూ మొబైల్ ఫోన్ వినియోగం ప్రమాదకరం, మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ దాటడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.అలాగే హైవేల్లో ఆటోలు అధిక లోడుతో నడపడం వల్ల కలిగే ప్రమాదాలు, హైబీమ్ లైట్ల వినియోగం, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయడం వల్ల ఏర్పడే ప్రమాదాలపై కూడా వివరించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోన్‌కు చెందిన ట్రాఫిక్ సిబ్బంది, టిటిఐ ఇన్‌స్పెక్టర్ అశోక్‌తో పాటు ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, బాధ్యతాయుతమైన రోడ్ యూజర్లుగా మారాలని అధికారులు ప్రజలను కోరారు. నగరవ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో 'అరైవ్ అలైవ్ణ క్యాంపెయిన్ కీలక పాత్ర పోషిస్తోందని అధికారులు పేర్కొన్నారు.



# చందంపేట రూపురేఖలు మార్చుతున్న సర్పంచ్ మహమ్మద్ సాదిక్

**నాడు కంపచెట్లు-నేడు సుందర రహదారులు**

**మార్పు చూపిస్తున్న చందంపేట సర్పంచ్:**

పరిశుభ్రతలో మేటి.. చందంపేట సాటి:

చందంపేట గ్రామ వికాసమే ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా చందంపేట సర్పంచ్ మహమ్మద్ సాదిక్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించి, చందంపేట ఆదర్శ గ్రామం వైపు తీసుకెళ్తున్నారు.గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఏపుగా పెరిగి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా మారిన కంపచెట్లను సర్పంచ్ నిన్న జేసీబీ ద్వారా స్వయంగా పర్యవేక్షించి తొలగింపజేశారు. రోడ్డు పక్కన పిచ్చిమొక్కలు తొలగించడంతో రహదారి ఇప్పుడు విశాలంగా, సుందరంగా కనిపిస్తోంది. దీనితో పాటు గ్రామమంతటా పారిశుధ్య పనులను ముమ్మరం చేసి, చెత్తాచెదారాన్ని తొలగించి గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దారు.సర్పంచ్ చూపిస్తున్న చొరవపై గ్రామ ప్రజలు మరియు యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రోడ్లు శుభ్రంగా ఉండటంతో పాటు, గ్రామ సమస్యల పట్ల సర్పంచ్ తక్షణమే స్పందిస్తున్నారు.అని స్థానిక యువత కొనియాడారు.ఈ సందర్భంగా సర్పంచ్ మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ:"గ్రామస్తుల సహకారంతో చందంపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యం. పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పనులను చేపడతాం." అని పేర్కొన్నారు..





## ఏఐఎస్ఎస్‌డి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ జనవరి 13 వార్త మిర్రర్ : ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ 2026 క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, దళిత రత్న డా.బుర్రి వెంకన్న చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, దళితరత్న డా.బుర్రి వెంకన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 1927 లో మార్చ్ 13న భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వీయ హస్తాలతో ఆవిష్కరించిన ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కులమత వర్గాలకు అతీతంగా యువకులు, మహిళలూ, ప్రజల్లో సామాజిక చైతన్యం నింపి వారి సమగ్ర అభివృద్ధికై పాటుపడాలన్న తపనతో ఈ సంఘం ఏర్పరచడం జరిగిందన్నారు. ఈ సంఘం ఏర్పడి 99 ఏళ్లుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దళిత రత్న డాక్టర్ బుర్రి వెంకన్న. దేవరకొండ నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు అన్యపాక సంజీవ కొండమల్లేపల్లి మండల కన్వీనర్ మేదరి ప్రసాద్ కరాటే సురేష్ తదితర దళ్. సభ్యులు పాల్గొన్నారు.

## భారత్ లో పర్యటించనున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ

గుజరాత్‌లో జరిగిన ఓ అధికారిక కార్యక్రమంలో పోలిష్‌చుక్ మాట్లాడుతూ.. అధ్యక్షుడు జెలెన్‌స్కీ భారత దేశాన్ని సందర్శించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ సంయుక్త కమిషన్ సమావేశం ప్రభుత్వ స్థాయి వేదికగా ఉండి, సహకారానికి సంబంధించిన నిర్దిష్ట రంగాలపై చర్చలకు అవకాశం కల్పిస్తుందని వివరించారు. ముఖ్యంగా ఔషధాలు, పరిశ్రమలు, ఓడరేవుల అభివృద్ధి, పర్యాటకం వంటి రంగాల్లో ఉన్న వ్యాపార అవకాశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. గుజరాత్‌లో అందుబాటులో ఉన్న సామర్థ్యాలపై ఉక్రెయిన్ ప్రత్యేక ఆసక్తి చూపుతోందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న రష్యా – ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు శాంతి చర్చలు జరుగుతున్నప్పటికీ, ఇప్పటివరకు స్పష్టమైన ఫలితం కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఇదివరకే ప్రకటించారు. ఇటీవల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటన సందర్భంగా కూడా యుద్ధాన్ని విరమించాలని ప్రధాని మోదీ ఆయనను కోరిన విషయం విదితమే.

## మీడియాపై సిట్ వేశారు సరే...

## మీ నేతల స్కాంలపై ఎందుకు వేయలేదు?: కేటీఆర్

ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయని చెబుతున్న పలు ఘటనలను కేటీఆర్ తన ప్రకటనలో ఏకరవు పెట్టారు. "ఒక మంత్రి పీఏ, రేవంత్ సహచరుడు కలిసి పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లు డిమాండ్ చేస్తే దానిపై సిట్ లేదు. ములుగు జిల్లాలో మంత్రి పీఏ ఇసుక దందాలో కోట్లు దండుకుంటే చర్యలు లేవు. రెవెన్యూ మంత్రి కుమారుడు వందల కోట్ల భూకబ్జాకు పాల్పడితే, కేసు పెట్టిన పోలీస్ అధికారి బదిలీ అయ్యారు కానీ, కబ్జాపై విచారణ లేదు" అని కేటీఆర్ ఆరోపించారు. అంతేకాకుండా, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ఓ కాంట్రాక్టర్‌ను రూ.8 కోట్ల కోసం బెదిరించారని, కస్తూర్బా గాంధీ పాఠశాలల బంకర్ బెడ్స్ కొనుగోలులో రూ.100 కోట్ల కుంభకోణం జరిగిందని, లిక్కర్ హోలోగ్రామ్ టెండర్ వివాదం, చీప్ లిక్కర్ కంపెనీలకు అక్రమ అనుమతులు వంటి అనేక స్కామ్‌లపై ప్రభుత్వం ఎందుకు సిట్ వేయలేదని ఆయన నిలదీశారు. యూనివర్సిటీ భూముల అమ్మకంలో భారీ మోసం జరిగిందని సుప్రీంకోర్టు కమిటీయే తేల్చినా విచారణ జరపకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. "అధికార పక్షానికి సన్నిహితంగా ఉండే ఓ టీవీ ఛానెల్ వేసిన వార్తను కేవలం ఉటంకించినందుకు అనేక ఛానెళ్లపై, డిజిటల్ మీడియాపై సిట్ ఏర్పాటు చేశారు. అసలు వార్త వేసిన వారిని వదిలేసి, ఈ కొత్త డ్రామా ఎవరిని కాపాడటానికి? ఎవరిని వేటాడటానికి?" అని కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రశ్నించే మీడియా గొంతుకలపై వేధింపులు ఆపకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

## ధాన్యం కొనుగోలులో తెలంగాణ చారిత్రక మైలురాయి: ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చారిత్రక మైలురాయిని అధిగమించిందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2025–26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించిందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించినట్లు వెల్లడించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని మంత్రి స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న రైతులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకాలని మంత్రి వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ఈ దిగుబడికి రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామని ఆయన అన్నారు.

## సార్లంకపల్లె గ్రామం అగ్నికి ఆహుతి కావడంపై జగన్ దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం సార్లంకపల్లె అగ్ని ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ గిరిజన గ్రామంలో 38 పూరిళ్లు దగ్ధం కావడం కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షణాల్లో ఊరంతా భస్మీపటలం కావడం విచారకరమని అన్నారు. బాధితులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అండగా నిలవాలని... వారికి వసతి, ఆహారం అందించాలని సూచించారు. తక్షణ సాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించాలని, కొత్త ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. కొత్త ఇళ్లు నిర్మించి ఇచ్చేంత వరకు వారికి అన్ని విధాలుగా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాదం వివరాల్లోకి వెళితే... మన్యం మారుమూలన ఉండే ఈ తండాలో అగ్నిప్రమాదం సంభవించింది. నిమిషాల్లోనే ఊరంతా కాలి బూడిద అయిపోయింది. మూడు పక్కా ఇళ్లు మినహా 38 పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. అడవి తల్లిపై ఆధారపడి జీవించే గిరిజనులు సంక్రాంతి సందర్భంగా సరుకును కొనుగోలు చేసేందుకు తుని పట్టణానికి వెళ్లారు. ఆ సమయంలోనే ఈ ఘోరం సంభవించింది. 50 కిలోమీటర్ల దూరంలోని తుని నుంచి అగ్నిమాపక సిబ్బంది